REG No M 2185 REG No N 45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు - దక్కను

GOLKONDA PATRIKA.

HYDERABAD Dn.

సంపుటము ౫ ప్రమోదూతనామ సంవత్సర ఆషాఢ శు॥ ౭ బుధవారము 2—7—30 సంచిక ౧౬

పండిత మోతీలాలుగారి అరెస్టు

మన విద్యాస్థితి

(దేశాభిమాని)

నైజాము దేశము దేశీయ రాజ్యములలో కెల్ల గొప్పది. పెద్ద చారిత్రిక ప్రశస్తి శిల్పకళా నైపుణ్యమునకు నిలయము జగద్విఖ్యాత కవీశ్వరులకు పుట్టినిల్లు. జగదేకవీరుల జన్మభూమి పవిత్ర నదీనదముల విహారస్థలము. ఇంక నెన్నియో విధముల కొనియాడదగిన చాల వేల చదరపు మైళ్ళ వైశాల్యముగల దేశము. నేటిస్థితి విచారకరము, శిల్పకళా నైపుణ్యమును చాటు దేవాలయములు స్థూపములు జీర్ణమై కూలి మట్టిలో గలయుచున్నవి. లోక ప్రసిద్ధమైన కట్టడములు, పనులు విపరీతమైన పద్ధతిగా నాశనమగుచున్నవి. శిలాశాసనములు త్రొక్కుడుబండ లగుచున్నవి. వీరవిగ్రహములు పోయి రాళ్ళగుచున్నవి. సూతులు కంటికి కలికమునకైనను కానరాగ. హక్కులు నైతము కరువైరి, మనకు మేలుచేయునదేదియో కీడుచేయునదేదియో మనమెరుగకైతిమి. సర్కారువారు మనకుచేసినదియు చేయుచున్నదియు మేళ్ళని మనమెరుగజాలమయితిమి. మన హక్కులను మన స్వామ్యములను గుర్తింపజాలమయితిమి. సర్కారునకు సహాయము చేయుటకు మారుగ భారమయితిమి. సర్ హైదర్ నవాజు జంగుగారు తమ నివేదికలో వ్రాసుకొనినట్లుగా ప్రజలయొక్క సహాకారములేమిచే వారి పరిపాలన కార్యము భారముగా కొనసాగుచున్నది. ప్రభుత్వము ప్రజలయొక్క సహాకారము లేనిచో నెగ్గుట మిక్కిలి దుస్తరము. ప్రజలు విద్యావిహీనులైనచో సహాకారము సున్న. ప్రపంచములో మనుష్యుడు మనుష్యోచితమగు కర్తవ్యత సంపాదింపగలుగుటకు, తనదైన ధర్మము పంథము నెడల నెకవేర్పు గలుగుటకు, దేశభాషాభివృద్ధికి కృషిచేయగలుగుటకు, ప్రజాహిత జీవనము సాగింపగలుగుటకు, అనగ దుగునను విశ్వైకశ్వ్య వ్యవహారములందును ప్రపంచ వ్యవహారముల యందు మెలగగలుగుటకు విద్యావశ్యకత యెంతయో కలదు. విద్యావశ్యకత ఎల్లరికిని కలదు. ఒకరైతు తన కియ్యవలసిన రశీదునందేమున్నదో తెలిసికొనుటకునుకూని ఒక సామాన్యుడను తాను కొన్న రైలుటికెట్టు వెల యెంతయో తెలిసికొనుటకు గాని, నొక వర్తకునకు, వెండిబంగారముల వెల యెంత హెచ్చుచున్నదనియు, ఏల హెచ్చుచున్నదనియు తెలిసికొనుటకు విద్య యత్యావశ్యకమై యున్నది.

ప్రస్తుతము మన విద్యాస్థితి మిగుల గర్భనిర్భేదకరముగా నున్నది, ప్రతిశతికి ముగ్గురట పురుషులదీగతి యున్నప్పుడు స్త్రీలమాట చెప్ప నక్కరయే లేదు. ఇట్టి స్థితిలో సర్కారువారి నేమియనుటకును తావులేదు. సర్కారువారు ఉదారులై సంవత్సరమునకు [౭౦] లక్షల రూప్యములను

తాత్కాలిక జాతీయ మహాసభాధ్యక్షులు

వెచ్చించుచున్నారు. కాని యీసందర్భమున నొక్క సూచనమాత్రము చేయదగియున్నది ఈ ఖర్చునందు [౭౦] లక్షలకు మించిన మొ[illegible] మూల్యమిట్లున్నత కళాశాలాదుల పై (౫౫) లక్షల [illegible] మికవిద్యపై వెచ్చించుచున్నారు, బీదలైనప్రజ లెల్లరును పైయూను తరగతుల విద్యనుండి హెచ్చులాభము పొందజాలరు అట్టి విద్యావిగ్రహము యొక్క తలబరువులను సృష్టించిన శరీరాంగములను గలిగి గనుపించుచున్నది [illegible] ప్రపంచములో ప్రవేశించుటకు మొదలు బీదపిల్లలు చదువను, వ్రాయను, లెక్కలవేయుట నేర్పుటకు (౨) రెండుసంవత్సరములు వెచ్చింప వెనుదీయుదురు. వీరి సంఖ్య ప్రబలినచో గాని ప్రపంచ సంఘ ప్రబలజాలదు. కావున సర్కారువారు ప్రస్తుతము చేయుచున్న ఖర్చులను తలక్రిందుగా అనగా ౫౦ లక్షలవరకు ప్రాథమిక విద్యపైనను ౭౦ లక్షలు ప్రాథమికేతర విద్యపైనను వెచ్చించిన బాగుగానుండును. అటులచేయునెడల సర్కారువారుచేయు పెద్దవ్యయము సంతృప్తికరమైన పర్యవసానము కలిగింపజాలదు. ఎక్కువ కెక్కువగా సర్కారువారు ఒకకోటి రూప్యములవరకును ఖర్చుపెట్టగలరు, గాని యింతకంటె హెచ్చుచేయజాలరు. కావున విద్యాప్రియులైన ధనికులు ముందువచ్చి బీదల సౌకర్యార్థము పలుతావుల బడులను పెట్టించి విద్యాసౌకర్యములను కలుగజేయవలయును. మన దేశము కన్న చిన్న సంస్థానములయొక్క స్థితి చూచిన యెంతో యుత్సాహకరముగా నున్నది. మైసూరు రాష్ట్రమున విద్యావంతులు ప్రతిశతి ౧౨ బరోడారాష్ట్రమున ౧౪ తిరువాన్కూరున ౨౪ కొచ్చిన్ ౨౫ యూరపు ౯౦ జపాన్ ౯౨ ఇంగ్లండు ౯౬ జర్మని ౯౮ గలరు. ఇట్టిస్థితి యీదేశములకు ప్రజలు చురుకుగా శ్రద్ధగొని పనిచేయుటచేతనే కలిగెను, వారు గ్రంథాలయములను స్థాపించి సంఘసంఘములను గ్రంథాలయ శాఖలను పఠనమందిరములను నెలకొలిపి వాటివలన తాము లాభము పొంది ఇతరులను లాభముపొందునట్లు చేయుటచేతను నిరంతరము పత్రికాపఠనము చేయుచు విద్యాప్రియులై తమ ఆదాయములో కొంతభాగము ఖర్చుపెట్టి విద్యావ్యాప్తిచేసిరి.

గావున పాఠకులారా! తాము పత్రికలకు చందాదారులుగాచేరి, గ్రంథాలయములను పోషించి విద్యాసంస్థలకు విరాళములొసగి తమపిల్లలకు విద్యగరపి సర్కారువారి ప్రయత్నములందు సాయపడి తమ హక్కులనుపొంది యోగ్యులైనవారు లగుదురుగాక యని మనవి చేయుచున్నాను.

అ. భా. కాంగ్రెసు కమిటీ

చివర తీర్మానము నిషేధింపబడెను

అలహాబాదునందు జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశపు చివర తీర్మానము నిషేధింపబడవలయునని యు. పి. ప్రభుత్వమువారు తెలియజేసిరి

గాంధిమహాత్ముడు విడుదలచేయబడును

మహాత్మాగాంధిగారు జూలై నెల ౧౦ వ తేదినాడు జైలునుండి విడుదల చేయబడునని వినవచ్చుచున్నది. కలత్త

విలేఖకులు కావలెను.

ప్రతి తాలూకా నుండియు మా పత్రికకు వార్తలు పంపుటకై విలేఖకులు కావలయును. అభిలాష కలవారు మాకుతమ విలాసము తెలుపగలరు.

సంపాదకుడు
గోలకొండ పత్రిక
హైద్రాబాదు దక్కన్

జీవితమంతయు వేచియుండిన పవిత్ర ప్రేమము.

నెపోలియన్ మహాచక్రవర్తిని ప్రేమించిన యువతివిషాద గాథ

ఎమ్ కోదండరామరెడ్డిగారు

నెపోలియన్ మానసిక దౌర్బల్యము.

నెపోలియన్ ప్రపంచమున అధికార నిర్వహణముకొరకుగా అవతరించినాడు. తన పురుషత్వమునకు అత్యంత విరుద్ధమైనవి స్త్రీలౌల్యము ప్రకృతులను అనుచుటయే యని స్మరించుకొన్నాడు. ప్రపంచాన్నంతయే సర్వమూపరిత్యజించే దుర్బలమనస్కుడను కానందున గాదు నెపోలియను హృదయమును నమలిచే సినిశిత ప్రేమతో ప్రతీక్షించుచుండేవాడు కాదు. అతని ప్రణయమున పెకోవి కోర్కెగయుండినా ఎప్పుడునూ దానికిలోబడి యుండలేదు తాను అత్యంతము ప్రేమించిన జోసఫైన్ బోహార్ చేయుక్క తలంపుముకూడ ఒక్కరాత్రి నిద్రనుగాని, ఒకదినపు పనినిగాని భిన్నము చేసియుండలేదు.

రూపవంతుడు గాదు కానీ నెపోలియను రూపవంతుడే

చిన్న ఆకృతి, పొట్టిగొప్ప కంటునరక, కాంతిరహితమైన దేహఛాయ, వేదబాహులతి దూలినముఖము, కొంతలోతుకుచ్చగలిగిన నిశితదృక్కులు గలవీతనికి.

ఇట్లు ఆకర్షణయాకృతికొనున్నను ప్రతిస్త్రీయు ఏకైకమైన అదరణానురక్తులు కలిగి యుండేది దీనికి హేతువైన నిగూఢరహస్య మెవ్వరికిని తెలియదు. తన జీవితమంతయు సర్వత్రడై యుండియు హృదయంగమపద్ధతి, ఎనోజ్ఞమైన దృక్కు అనేక ప్రతీయువతివి తన్ను నిష్కలంకముగ ప్రేమించుచున్నా వాడు వారికిస్ఫురింపజేసేవాడు ఇతడు అంగనల ప్రేమించుట మాత్రము యదార్థము. మార్సెల్సునందు సైనికోద్యోగిగా నుండినప్పుడు నిశిథాల లోవలపు పరిభ్రమణాల అనంతముగా గావించుచుండినను అది ఇతనిమహత్తర భవిష్యత్తునకుం మపరచజాలక పోయినది అన్ని విధములను యువతులు, వివిధవయస్కులు ఇతనితో వినోదించెడివారు అర్హవివిధశయ్యలతో వారి ననుభవించుచుండెడివాడు.

జీవితాంతమువరకు సాగిన ప్రథమ పరిచయము.

ఈ మహాచక్రవర్తిని నెపోలియన్ బోనపార్టు యొక్క చరిత్రక ప్రేమగాథను సంబంధించిన జోసఫైనుకాను ముందు అవసరరాజకీయములు భగ్నముజేసిన మరియొక పరిణామదంతముగలదు.

అది యాయన 1795లో మార్సెల్సు నగరమున నిర్బలనిడిగా విహారము చేయుచుండినపుడు జరిగినది. విధిచే నెపోలియన్ భార్యగా నిర్దిష్టమయినట్లు గావ్పించిన డెసిరి అను బాలిక మధ్యతరగతికి జెందిన ఒక కుటుంబిని. వ్యాపారస్థురాలు.

వాదమే అనురక్తికి మూలము

నెపోలియన్ తన మిత్రుడు జోసఫ్ ఒకనాడు ఒకచోట పరుండియుండిన ఒక యువతిని ఇల్లుజేర్చినాడు. అనుదినము బాలికజాలీకి ఇతనికి పరిచయము బలసిపోయినది. ఒకనాడు జోసఫ్ యీసుఖకుటుంబముతో పరిచయము గావించుటకు నెపోలియన్ను పిలుచుకొనిపోయెను. ప్రథమమున జాలీ సోదరి డెసిరీని చూచి మొగడై అపెమ్మాతృతచే ఆకర్షిత హృదయుడైపోయినాడు, ఈ నలుగురు తరుణవయస్కులు స్నేహితులైనారు. ఒకనాడు డెసిరీకి నెపోలియనుకు తీవ్రవాదము రేగి కలహములోనికి దిగినది.

"అయితే అబ్బాయి, నాకు జ్ఞానం లేదంటావా" అన్నది డెసిరి ఆవేగముతో "అంతా అట్లే అమ్మా అయినా నీతో దుర్భాషాయిన వాక్యములు పలకడం హృదయంగమమైన యం" అన్నాడు బోనపార్టు నింపాదిగా

కుటుంబసౌఖ్యమునకు ఒకరికి మరియొకరు లోబడుట అవసరము.

అంత వెలువడిన నెపోలియన్ "డెసిరీ, నీకుచాలా చపలత్వమున్నది, పైన మొండివైన మనిషివి జోసఫ్ను పిలువవద్దు. కుటుంబసౌఖ్యమునకు ఒకరిపై మరియొకరు అధికారము వహించియుండుట అవసరము, నీవు జోసఫ్ మైత్రి మనమున్నగల్వాను. అట్టి స్నేహము తీవ్రత చేకొల్పుకుని తారుణ్యము వినుము ప్రార్థించుచు కొన్ని నేను. జాలీ భిన్నమతము వద్దనమ్ము కదా భార్యలమై, సుఖ్యాతి లావణ్యపుసౌఖ్యమునకలవారము కొన్నిన జోసఫ్ జాలిని, నేను డెసిరీని వివాహమాడవలయునను" అని పలికినాడు.

ఒకనిమిషమునకుముందు డెసిరి క్రోధోద్వేగముతో ఊడికి పోవుచుండినది. మారిపోయినది అతని రహస్యపు మాపులకలలో బడిపోయింది కౌగిలించుకొన్నది. ఇద్దరూ ఏకమైపోయినట్లు భావించినది. శారీరక బాధలతీగేవరకు మొరటుగా ఆమెను నెపోలియను బిగించినాడు.

అనుకొన్నట్లు జోసఫ్కు జాలీకి పెండ్లి అయిపోయినది డెసిరి చిన్నదని తల్లినిరోధించుటచే యీజంట పెండ్లిమాత్రం ఆగింది బహుశా రెండేండ్లు!

డెసిరీపట్ల నెపోలియన్ ప్రేమ ఇతర స్త్రీప్రణయము హోగాడలో ఒక ప్రకరము మాత్రమే? ఎట్టి శౌల్యమునుగాని ఇతను వదలలేదు. పలుమారు డెసిరి నెపోలియను కలుసుకొనేవాడు. స్వైరమైన స్వాతంత్ర్యము అనుకృపూర్ణ హృదయముతో డెసిరి ప్రేమించుచుండేది.

ఈగాధను విషాదపూరా సాధించినవి. నెపోలియన్ మైత్రోత్సాహములు అతనిని ఖయిదు జేసినవి. అతనిని హీనము జేసినవి.

చెరనుండి విడుదలైన తన విషయమును నివేదించుటకు ప్యారిసునగరమునకుపోయి తలపెట్టినాను. ఈవిడ్కోలే హృదయవిదారకమైనది.

కడపటివీడ్కోలు

డెసిరీ నెపోలియన్ మాతావమాతల కంటెను ఎక్కువక్షములందు అతనిని కరచులోనేయుండినది చెరసాలనుండి బయటవచ్చినప్పుడు ద్వారంలో ప్రతీక్షించుచుండి ప్రథమమున అతనికి మనసార స్వాగతమిచ్చినది యీమే అతని ముఖము ఇంకమూ తరుణతేజముతో వేగమాపుతతోనున్నది, భూమినలె అనంతవృద్ధమగను, సతత తరుణముగను నుండినది కాని. అతనిహృదయమునందలి ఒక అస్పష్టమైన మార్పును మాత్రము ఆమె గమనించినది, కాని

తలచని పెండ్లి

పారిసునుండి జాబులు వ్రాసెదనన్న వాగ్దానమును కొంతకాలము చెల్లించుకొన్నాడు, జాబులు నిలిచిపోయినవి నెపోలియనును జోసఫయినుతో జరుగనున్న వివాహమును గూర్చి విన్నది.

డెసిరి బెర్ నాడోల్ అను స్వీడను రాజును వివాహమాడినది మరియొక స్త్రీ అయిన నెపోలియను ద్వేషవిషముతో నుంచేది కాని యీ మెమరణపర్యంతము నెపోలియన్ను ప్రేమించి అనందించుచుండేది పెండ్లాడియు నెపోలియన్ మీద అభిప్రాయముచే తన ప్రథమపుత్రునికి నామకరణమును నెపోలియన్ చేతనే చేయించినది,

అచంచల ప్రేమ

పరిత్యక్త అయినదానులకు నెపోలియను సమ్రాట్కిందటకు మాత్రమే అట్టి మహా పురుషుని హృదయమును ప్రప్రథమున హరించినని గర్వముని గర్వపడుచుండెడిది. ఇట్లే నెపోలియను నుండి మరియొక తేను ప్రేమించినను అవసరతము తాను మొదట ప్రేమించిన బాలికపట్ల కోమలానురాగము కలిగియుండేవాడు. జోసెఫిన్ కో గానే డెసిరి దంపతులు బహరింప వారికి పారిసు నగరమున ఒక పెద్ద భవనమొసగినాడు.

దుర్భరజీవితము

కొన్ని గాలపు వర్త చనిపోయినాడు. దానురాదు అపస్మారకమైనది. హృదయమువాపుడు నెపోలియన్ 1821 లో హెలినాద్వీపమున ఘోర మరణము పెద్ద అవమానములో పొందినాడు ఈ మరణవార్త విని మెమ్మ తేను ప్రతిదినము తనకొరకు నెపోలియన్ ఎప్పుడు వచ్చి సుఖముగా స్టాక్హాం [స్వీడను రాజధాని] నందు జీవితము గడపునను గాఢ విశ్వాసముతో అధ్యాత్మము వరకు వేచి యుండెడిది.

ఏ కొరికగా భోజన చేయుచూ తలవని తలంపుగా అతడు వచ్చునేమో యని ఆమునకుగా ఒక కుర్చీవేసి పెట్టియుంచేది యీ అంతిమ యుగని ప్రతీక్షణముతో ఆరోగ్యము చెడినది. పడకను దగ్గర్కి అనుకూలముగ చాల పెద్ద దానిని కూర్చునది. కదకు ఒకమనిషి సహాయముగాని దానిని ఎక్కుటకు వీలుగానుండినది.

ఇటు జీవితాంతము యూరోప్ యాత్ర 1800 లో చనిపోయినది ప్రియుని కొరకు వేచి యుండి ఒకరాత్రి అలస్యముగా నర్తనశాలకు పోయినది. ప్రదర్శనము ప్రారంభమయినది తాను రాకముందే ప్రారంభించుట అవమానముగా ఎంచి కలిగినరోషముచే మెదడునందలి నెత్తురు నరములలో ఒకటి పగిలి మరుసటి ఉదయముననే మరణించి భౌతికముగ హృదయశాంతిని కూర్చుకొన్నది.

తోరుదత్తు కన్య

మనుష్యులను ద్వివిధములుగా భాగింప నగును. ఒకజాతి మానవుల జీవితము వినోదములకును, వివిధములగు అభిరుచులకును లేక ఆనందరహితముగ గడచి పోవును. వారి గతపునది నీరస జీవనము. ఒకజాతి మనుష్యుల స్వభావ మత్యద్భుతము, నత్యాశ్చర్య కరముగా నుండును. వారిలోని యాత్మికశక్తులు వారికి తెలియకుండగనే యవగ మట్టిని విజృంభించుచును, వారి హృదయములందు సుఖసాగర తరంగము లుప్పొంగ నుప్పొంగు చుండును. వారేవస్తువు నాలోకించినను, యేకార్య మొనరించినను ఆనందమందు గోచరించు చుండును. అట్టివారి జీవితమే ధన్యమైనది.

బ్రిటిషు వారి పాలనమున హిందువులకును నాంగ్లేయులకును ఐకమత్యము గలిగి యిరువురు యేకాభిప్రాయులయి స్నేహము గలిగి నర్తించుచుండిరను విషయ మెల్లరకును విశదమై యున్నది. ప్రాక్పశ్చిమ భాషాసౌధ కవాటములు తెరువబడెను. ప్రాగ్దేశీయులు పశ్చిమ దేశీయుల భాషాలాలిత్యమును గ్రహించిరి. పాశ్చాత్యులును ప్రాగ్భాషా మాధుర్యము గ్రోలసాగిరి. హిందూ దేశములో జన్మించిన వారిలో గొందరాంగ్లభాషా కవితా వధూటిని వివిధ భూషణములతో నలంకరింప సాగిరి. సరోజినీదేవి, రవీంద్రనాథ టాగోరు హరీంద్రనాథ చట్టోపాధ్యాయులు మున్నగువారి యాంగ్లకవితాకుసుమములు ప్రపంచము నందెల్లెడల మార్మ్రోగుచున్నవి.

అట్టి కవితాభిమానుల కపూర్వము జన్మించి స్వల్ప జీవిత వ్యవధిలో ప్రసంగించి యాంగ్ల కవితా దానముచే సమ్మోహింపజేసిన తోరు దత్తు జీవిత చారిత్రము [illegible].

తోరుదత్తు ౧౮౫౬వ సంవత్సరము కలకత్తా నగరమున జన్మించెను. ఆమె తలిదండ్రులు క్రైస్తవ మతమును స్వీకరించిరి. ఆమె [illegible] అన్యభాష [illegible]. ఆమె పదమూడవయేట తండ్రితో గూడ విదేశము సందర్శింప బోయెను. వారు ఫ్రాన్సు, ఇటలీ, ఇంగ్లాండు దేశములను సందర్శించిరి.

ఆ దేశములందు [illegible] నాలుగేండ్లలో [illegible] ఫ్రాన్సు దేశమునందు [illegible] గొప్ప మానసి[illegible] గడిపె. [illegible] పాఠశాలలకు తోరుదత్తు [illegible] ఆమె [illegible] ఫ్రెంచి [illegible]. [illegible] వారు [illegible] మానసి[illegible] [illegible] కేంబ్రిడ్జిలో [illegible] సంవత్సరములను [illegible] ఫ్రాన్సు [illegible] దేశ [illegible] గ్రామ [illegible]. ఆమె [illegible] హృదయ [illegible] దేశమే [illegible] కొరకు [illegible] ఆమె [illegible] చంద్ర[illegible] తన [illegible] [illegible] మొక్కపాటి [illegible] ఆమె [illegible] వ్రాసెను.

మాతృభాషయందే కాక [illegible] పరనాపక[illegible] [illegible] ఆంగ్లభాషయందు సమాశక్తి [illegible] కలిగించుట కాండె [illegible] శ్రమపడెను.

౧౮౭౩ సంవత్సరమున వారు హిందూ దేశము నకు తిరిగివచ్చిరి. [illegible] జీవిత సా[illegible]గరి. తోరుదత్తు సోదరియగు ఆరుదత్తును ఆమె సోదరుడును క్షయవ్యాధి పీడితులయి మరణించిరి. తోరుదత్తు ఆమె తలిదండ్రులను విచారసాగర నిమగ్నుల నొనరించిరి. తోరులత హృదయాంతర్భాగమున సంతాపాగ్ని «నాజీవిత నాటకరంగము కూడ కొలది కాలములోనే సమాప్తము కానున్నది. నాజీవితాశయముల త్వరపడి నెరవేరు కొను” మని పలికినట్లయ్యెను.

౧౮౭౬వ సంవత్సరమున నామె ఫ్రాన్సు దేశపు కవులను గురించి యొక విమర్శనము వ్రాసి బెంగాలు మేగజైనులో ప్రచురించెను. అదిచూచి యెల్లరును విస్మితులయిరి, తదనంతర మామె ఫ్రెంచి భాషలోని ౧౬౫ పద్యముల నాంగ్లభాషలోనికి తర్జుమాచేసి అమెపే ౧౮౭౬వ సంవత్సరమున ప్రకటించెను. ఈ గ్రంథమును జదివి యనేకులు విస్మయ చకితులైరి.

ఇంగ్లాండు దేశమున నప్పుడు వినుతి కెక్కిన విమర్శకుడు తోరుదత్తు కవిత నిరుపమైనదని ప్రశంసించెను. ఫ్రెంచి విమర్శకులు కూడ నామె గ్రంథ మత్యుత్తమముగ నున్నదని పొగడిరి. స్పెయిను దేశపు యువతి అంకవ్వే నాంగ్ల భాషలో యొక నవలను ఫ్రెంచి భాషలో నొక నవలను వ్రాసెను. తరువాత హిందూస్థాన ప్రగీతములు, కథలు అను మరియొక గ్రంథము వ్రాసెను. అది ప్రచురింపబడుటకు పూర్వమే తోరుదత్తు కూడ క్షయవ్యాధి పీడితయై తన యిరువది యొకటవయేట ౧౮౭౭వ సంవత్సరమున మరణించెను. ఆమె మరణానంతరము హిందూస్థానపు గీతములు, కథలు అను గ్రంథము ప్రచురింపబడె. అందలి మహాభారత రామాయణ కథలు, భాగవతము నందలి కథలు యెంతయొ నాకర్షించెను.

ఆమె మరణమునకు సుప్రసిద్ధాంగ్ల వంగ విమర్శకులే కాక ఫ్రెంచి కవులును విలపించిరి.

ఈగ్రంథ మామె సంపూర్తి చేయకముందే మరణించారు. అందువె ప్రకటింపబడలే.

[సేకరణ]

పటేలుగారి శెలవు

మా రము రోజులకన్న నెక్కువ కాదు

సర్దారు వల్లభాయిపటేలుగారు విడుదల యైనతరువాత అహ్మదాబాదులోని నొక గొప్ప బహిరంగ సభయందు ప్రసంగించు ఇట్లనుడివిరి:—

“నేనేమైన మీకు పదేశింపను స్నానమునమ్మకము సమరము మొదలు కాకముందే నేను జైలునకు వెడలితిని. నా దేశమునందు జరిగిన సంగతులు నాకేమియు తెలియవు. మీయందరును జైలునకు వెడలు టకాడవా కొనందమునకు లగుచున్నది. గుజరాతు రాష్ట్రము శాంతముగా, కట్టుదిట్టముగా తన కార్యముల నెరవేర్చినది కావున దానినేన భినందించుచున్నాను.

జైలునందలి నాదినములను గురించి మీరు విచారించవచ్చును. అందులకు ప్రత్యుత్తరముగా జైలునందంతయు సుఖముగా నున్నదని నేను తెలియజేయుచున్నాను. అప్పటి నుండి తలలు బ్రద్దలు కొట్టబడుటలేదు. (హాస్యము)

జాతీయ మహోద్యమకుడును, లోకోత్తరపురుషుడును జైలులో నుండగా జైలుకు యటనుండి అన్నము తినుట మున్నగుట తోసమానము పడకి పైన్నిరించుట కాదె పండుటయే! ఉపన్యాసమును ముగించుచు పటేలుగారు తమ్మెపలువురు తీవ్రముగాను పన్యసించవలదని తెల్పిరి. అందువలన నేను తిరిగి జైలునకు వెడల వలసివచ్చును కొననేను ఉపన్యసింప వలయును కొనవలెను. నేను జైలునుండి వచ్చినక్షణము నా కొల్లు భావించుచునియె చెప్పి వచ్చితిని.

హిందూదేశ వార్తలు

పంజాబు

అరెస్టు సంఖ్య

నేటివరకు పంజాబులో ౧౩౭౦ సత్యాగ్రహులు అరెస్టు చేయబడి శిక్షింప బడిరని "ప్రతాప్" పత్రిక తెలుపుచున్నది

సైమన్ రిపోర్టు

దీనిని బుట్ట దాఖలు చేయుడు

సైమన్ నివేదిక బుట్ట దాఖలు చేయదగినది ఈ రిపోర్టును చదువుటకైన కాలము వ్యర్థము చేయదగదు వారు చేసిన సిఫారసులు సాధారణ సూచ్యములు. రంగాభిజాత ద్వేషపూరితములు. నిరుపయోగములు. దేశమంతయు దీనిపట్ల విముఖత చూపినదని మహమ్మదాబాదు మహారాజాగారు తమ అభిప్రాయమును వెల్లడించిరి

కలకత్తా

౧౨౮ శిక్షను

నారాయణ గంజులో ఒక సెలవరకును, కత్తులు కటారులు గాని క్రీడలు సాముగానులుగాని పుర సరిహద్దుల లోపల చేత పట్టుకొని తిరుగుట నిషేధింప బడును ౧౨౮ శిక్షను ప్రయోగింప బడెను.

బరంపురము

విశ్వనాధగారి శిక్ష

చెన్నపురి శాసన సభలో ఇదివరకు సభ్యులుగానుండిన శ్రీయుత విశ్వనాధ దాసుగారిని ౧౨౩, ౧౧౭, ఉ॥వ॥ ౭౮ సెక్షనుల క్రింద అరెస్టుచేసి. ఒక సంవత్సర కఠిన శిక్ష విధించిరి.

సిద్ధాపురగ్రామము

వలంటీరుల అరెస్టు

కాశీలోని సిద్ధాపుర గ్రామ మందును. చాందోలి తహసీలునందును పలువురు వలంటీరులు సత్యాగ్రహమున పాల్గొని వారని అరెస్టు చేసిరి. వీరి సంఖ్య ౧౮ అని తెలియుచున్నది.

బొంబాయి వైద్యాలయము

ప్రముఖులు దర్శించిరి

బొంబాయి కాంగ్రెసు వైద్యాలయమును పలువురు ప్రముఖులు దర్శించి తమ యభిప్రాయముల వెల్లడించిరి. అందు ముఖ్యులు "టైమ్సు" పత్రికా సంపాదకులు, సర్ ఫిరోజి సెత్నాగారు, జార్జి స్లోకొంబుగారు.

పటియాలా విచారణ

సిమ్లాలో వాదనలు

పటియాలా ఫిట్జుప్యాట్రిక్కు గారి విచారణ ముగిసినది త్వరలోనే సిమ్లాలో వాదనలు జరుగుననని ఏ. పి. వార్తలు తెలుపుచున్నవి

ఢిల్లీ వర్తకులు

కాంగ్రెసుతో ఒడంబడిక చేసికొనిరి

ఢిల్లీ కాంగ్రెసు కమిటీవారు విక్రయ నిరోధమును ప్రారంభించి నందువలన, వర్తకులు కొంత మాసముల వరకు విదేశ వస్త్ర వ్యాపారము చాలించుటకును అటు ఎమ్మట కాంగ్రెసువారి అజ్ఞ లేనిదే విక్రయము ప్రారంభింప మనియు ప్రమాణము చేసిరి

వల్లభాయి పటేలు

బొంబాయి వచ్చెదరు

శ్రీయుత సర్దారు వల్లభాయి పటేలుగారు బొంబాయి నగరు జనుల బహిష్కార వారసముల పాల్గొనదలచుచున్నారు

హిందూమహాసభ కార్యదర్శి

౬ నెలల కఠినశిక్షకు పాత్రులైరి

బెంగాలు హిందూ మహాసభ కార్యదర్శియగు పద్మరాజ మదనలాలు గారికి ౬ నెలల కఠిన శిక్ష విధింపబడెను

ఇంగ్లీషు బ్యాంకులు

హైందవులు బహిష్కరించుట

బొంబాయి రాజధానిలోని హైందవ వణిక్కులు ఇంగ్లీషు బ్యాంకులందు తమ పెట్టుబడి చేసియున్న రొక్కల వాపసు తీసికొన వలెనను విషయమై ఆలోచించుచున్నారు.

లాహోరు

లాహోరులోని నవజవాను సభలు అక్రమ సంఘము అని ప్రభుత్వమువారు శాసించిన తరువాత మూడు సంఘముల సభ్యులు అరెస్టు చేయబడిరి. నాల్గవ సంఘము పునరుద్ధరింప బడినది. కొన్ని సంఘముల పేర్లను మార్చబడినవి.

పంజాబు

మాలవ్యాగారి సంచారము

పండిత మదన మోహన మాలవ్యా గారు పంజాబు రాష్ట్రమందు విరివిగా సంచారము చేసిరి. వీరి సంచారమునందు ౫౦ లక్షల జనులు వీరిసందేశమును వినుట యేగాక ౭౫౦౦౦ స్త్రీలును వీరి యుపన్యాసములందు పాల్గొనిరి,

ఢిల్లీలో ఆర్డినెంసు

ఢిల్లీ పట్టణమందు వ్యాయవిరుద్ధముగా నడుచువారి పై అన్లాపుల్ ఇన్స్టిగేషన్ ఆర్డినెంసును ప్రయోగించుటకుప్రభుత్వమువారు అనుమతి యొసంగిరి.

సింధూ రాష్ట్రము

సిం, లోని మహమ్మదీయ నాయకులు యొద్ద మహమ్మదీయుల మసీదు కూడ లేకుండ నిలయమున ప్రభుత్వమువారు అజ్ఞ ఇచ్చిరను "టైమ్సు" పత్రిక ౧౬వ తారీఖు సంచికయందు ప్రకటించెను అది నిరాధార మైనదని బొంబాయి ప్రభుత్వ వార్తా సంస్థవారు తెలుపుచున్నారు.

పండిత మోతీలాలు నెహ్రూగారు అరెస్టు చేయబడి శిక్షింపబడిరి

కాంగ్రెసు కార్యాలయము

పోలీసువారి ఆధీనమునందున్నది

భారత జాతీయ మహాసభ కార్యకంఘమునకు అధ్యక్షుడగు పండిత మోతీలాల్ నెహ్రూగారిని కాంగ్రెసు కార్యదర్శియగు డాక్టరు సయ్యద్ అహ్మదు గారిని మొన్నటి దినము అలహాబాదులో అరెస్టు చేసిరి.

నిన్నటి దినము అలహాబాదు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు గారి యొద్ద విచారణ జరిగెను. నెహ్రూ మహమూదుగారలు తాము ఏమి ప్రభుత్వమువారిచే అమలునకు తేబడిన మూడు ఆర్డినెన్సులను ధిక్కరించుటయే గాక కాంగ్రెసు కార్యసంఘమునకు అక్రమ సంఘ సభ్యులు గానున్నారు. కావున వీరలకు అరు మాసముల విడి ఖైదు శిక్ష విధించబడెను.

సంయుక్త రాష్ట్రముల దొరతనమువారు ఇండియా దొరతనమువారితో నాలోచించి భారత కాంగ్రెసు కార్యసంఘమును. సంయుక్త రాష్ట్రములోని నవజవాను సంఘములన్నియును కూడ అక్రమ సంఘములని ప్రకటించిరి. ఈ సంఘము బహిరంగముగా ప్రభుత్వమును ధిక్కరించుచుండుటయే యిందులకు కారణమనియు ప్రకటించిరి.

"స్వరాజ్య భవనము నందలి" భారత జాతీయ కాంగ్రెసు సంఘ కార్యాలయము అక్రమ సంఘమని ప్రకటింపబడెను కావున తత్కార్యాలయమును ప్రభుత్వమువారు స్వాధీనము చేసి మొహరు కొట్టిరని తెలియుచున్నది

సర్దారువల్లభాయిపటేలుగారు జాతీయ మహాసభాధ్యక్షులుగా నియమింపబడిరి

అజాదుగారి నిర్బంధము

నిశీధసమయమున అరెస్టు చేయబడిరి

అఖిల భారత జాతీయ మహాసభ కార్య సంఘసభ్యులగు మౌలానా అబ్దుల్ కలాము అజాదుగారు కలకత్తాకు పోవుచుండగా దారిలో (పాట్నా) రాత్రి సమయమున నిర్బంధింపబడిరి.

నేడు చేరినవార్తలు

విఠలభాయి పటేలు

కాంగ్రెసు కార్యసంఘ సభ్యులగు శ్రీ విఠలభాయి పటేలుగారి పేర అరెస్టు వారెంటు జారీ అయినట్లు తెలియుచున్నది

తెనాలిలో గాంధి టోపీలు

రజతాబ్ద్య ప్రాంతీయ కాంగ్రెసు కార్యాధికారులగు కొమ్మూరి వెంకటాద్రిశాస్త్రిగారు గాంధి టోపీ ధరించినందువలన అరెస్టు చేయబడిరి,

గోలకొండ పత్రిక
ప్రమోదూత సం॥ ఆషాఢ శు॥ ౭
బుధవారము

దొంగ బసవన్న

మహమ్మద్ సిద్దీఖ్ అను వ్యక్తి హైదరాబాదు నగరములో నొక దుష్టప్రచారము చేయుచుండెను. ఇప్పుడు ఆ కల్పితావతారపురుషుడు నల్లగొండజిల్లాలో హిందూ మహమ్మదీయ కలహబీజములను నాటుచున్నాడు. మాస్వకీయ విలేఖరులు వ్రాసిన వార్తలే నిజమైనచో నీ మహమ్మదు సిద్దీఖు యొక్క దుర్మార్గ ప్రచారమును వెంటనే నిలిపివేయునట్లు చేయకుండిన ముందేమైన కలహములు జరిగినట్లయిన రాష్ట్రమునకు తీవ్ర నష్టము కలుగునని మేము సూచించుచున్నాము. ఈసిద్దీకి తాను బసవేశ్వరుని యవతారమని చెప్పుకొను చు యే హిందువులను హిందుమతమును దూషించుటయై యున్నది. మా ముసల్మాను సోదరులును ముసల్మాను అధికారులును ప్రభుత్వము వారును నీయంశమును నేల గమనింపలేదో తెలియకున్నది. ఎవ్వడైన నొక సామాన్య హిందూ వ్యక్తి బజారులు తిరుగనట్టివాడై కూటికార్జించు నుపాయము లేక నేను గహమ్మదువంటి పైగంబరుడనని వేషము ధరించి ముసల్మానులకు తన మతమును బోధించి ఇస్లాము మతమును దూషించి ముసల్మానులందరు హిందువులు గండని బోధించినవాని పర్యవసాన మేమగును? అదే ప్రకారమే యీ సిద్దీకి యిప్పుడు హిందువుల విషయమై చేయుచున్నాడు. ప్రతి చోటను హిందూ మతమును హిందూ మహాపురుషులను అవతార పురుషులను దూషించుచు హిందువులను గోమాంసము తినుమని బోధించుచు హిందువులను ముసల్మానులనుగా జేయుడు తన మతస్థులకు బోధించుచు అధికారుల సహాయ మిచ్చే నుపన్యాసములనిచ్చుచున్నాడట! ఈ యుపన్యాసములకు సెలవెవ్వరిచ్చిరి? ఈ విషయమటుండ హిందువులను గోమాంసము తినుమనుట యెంతటి గొప్ప తప్పో యతడు గుర్తించినాడో లేదో? ముసల్మానులను పందిమాంసము తినుమనిన నెంతకోపము వచ్చునో హిందువులకును గోమాంసము తినుమనిన నంతకోపమే వచ్చును.

ఈతని బోధల ఫలితముగా నల్లగొండలో బలవంతముగా కొందరిని అస్పృశ్యులనబడువారిని ముసల్మానులనుగా జేయుచున్నారట! మేమిదివరకొకతూరి యీ సిద్దీఖుని పేర్సనల్ చేయవలసినదని ప్రభుత్వమువారికి సూచించియుంటిమి. వీరి విషయములో హైదరాబాదులో నే మిరాష్ట్రములో నంతటనే హిందువులలో చాలసంచలనము కలుగుచున్నది ఈ వ్యక్తి వ్రాసిన యొక్క దుష్టగ్రంథము [illegible] ఆ గ్రంథమును నిషేధింపవలెనని హైదరాబాదు లో నేకకోలది హిందువులు సభచేసి తీర్మానించియుండిరి. ప్రభుత్వము వారును నట్లే ఆజ్ఞాపించిరి. కాని వెంటనే మరల దానిని అచ్చువేయుటకు ఆజ్ఞ యిచ్చినారు. ఆగ్రంథ మింకను నమ్మబడుచున్నది ఇంతియగాక నుమారొక మాసముక్రిందట లింగాయతుల మహాసభలో నొక పీఠాధిపతుల యాజమాన్యమున నీ దొంగ బసవేశ్వర సాహేబులవారి యవతారతత్వమును సభ్యులు ఖండించి ప్రభుత్వము వారికీ దొంగ బసవన్నవిషయములో తీర్మానమంపుకొనియుండిరి. దానివలనను లాభములేనట్లేయున్నది. ఇప్పుడందులకు బదులుగా యీ మాల్వీ బసవేశ్వరుగారు నల్లగొండ జిల్లాలో అధికారుల యిండ్లలోను, మసీదులలోను, బజారులలోను తన ప్రచారమును సాగించియున్నారు. తద్దేప్రకారముగా రాష్ట్రమంతయు చుట్టివచ్చుటకై యేర్పాటులు చేసినారు. ఏమో వీరి సంబంధియే ఆర్యసమాజ ప్రచారకుడొకడు వెళ్ళుచున్నాడట! ఈ ఆర్యుని యుపన్యాసములకు మాత్రము పోలీసువారు "నీకెవ్వరో సభచేయ సెలవిచ్చిరో యేమో" అని అనుచున్నారట! ఆర్యుడు గూడ గట్టివాడే! "సిద్దీఖు కెవ్వరిచ్చిరో"? అన్నాడట!

ఈ ప్రకార ముభయులను ఊరూర తిరుగనిచ్చిన హిందూ ముసల్మానులలో వైషమ్యములు హెచ్చగుటలో సందేహములేదు. ప్రభుత్వమువారు సిద్దీఖు విషయములో నింకెంతకాలము నుపేక్షాభావము వహింతురో యేమో తెలియదు.

శారదా శాసనము

నిజాంరాష్ట్రమందలి బ్రిటిషు ప్రాంతముల లో జూలై మొదటితేదినుండి శారదా శాసనము అమలులోకి తేబడును దీనివలన ప్రజలు ౧౪ వత్సరముల వయస్సుకంటె తక్కువ వయస్సుగల బాలికలకే గాని ౧౮ వత్సరముల వయస్సుకన్న తక్కువ వయస్సుగల బాలురకే గాని వివాహము చేయ వీలుండదు. అట్లు ఈ శాసనము నెవరేనియు అతిక్రమించినచో శిక్షకు పాత్రులగుదురు.

సికింద్రాబాదులోని వైశ్యులు కొందరు ఈ శాసనము పట్ల తమ అసమ్మతిని దెలుపుచు నొక సభను గావించిరని తెలియుచున్నది. చిన్నికూనలకు వివాహము చేయుట అశాస్త్రీయమని పలువురు విద్వాంసులు దేశాభిమానులు తెలిపినను కొందరు పూర్వాచార పరాయణులు తాబట్టిన కుందేటికి మూడేకాళ్లను సామెత ననుసరించి పాకులాడుట నొకవింతగాదు. దేశాభివృద్ధికి నిట్టి ఆటంకపరచువారెలు కొలదిమందియేగలరని పాఠకులు తెలిసికొందురుగాక!

హైదరాబాదు శాసనసభయందు "నాగ్రేబిల్లు" నుశాసనమొకటికలదు. దానిని పండిత కేశవరావుగారు ప్రతిపాదించి యున్నారు. త్వరలోనే నిదియు ప్రజల సౌకర్యార్థమై అమలులోనికి తేబడునని యూహించుచున్నాము.

ఇంటి మిడేషన్ ఆర్డి నెన్సు

తూర్పు ఖాందేషు జిల్లాలోని షగోల, జాల్గామ్, చాళీస్గాం పాచోరా, పాచోర, అమాల్నేరు, జామ్నేర్, అమల్నేర్ తాలూకాలందు ఇంటిమిడేషన్ ఆర్డి నెన్సును బొంబాయి ప్రభుత్వము వారు అమలులోనికి తెచ్చిరి

(ఆం. డై. ౯ ౨)

నిరాధార వార్తలు

బొంబాయిలోని పేరుబోర్సు ర్యు నొక ఊరేగింపును తీసిన విషయమును గురించి కొన్ని పత్రికలు నిరాధారపు వార్తలు వ్రాసినవి. అవి సరియైనవి కావు. అసలు జరిగిన విషయమేమన పోలీసువారలు ఊరేగింపువారలను అచ్చటనుండి వెడలిపొమ్మనగా, కొందరు ఇద్దరిద్దరుగా లేక మగ్గురేసి జనులు వెడలిపోయిరి. అగనుకొంతమంది పోనందున పోలీసువారు తమ శక్తి నుపయోగించిరి అని బొంబాయి డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషను బీకోగారు మాకు వ్రాయుచున్నారు.

ఆంధ్ర దేశ వార్తలు

ఆంధ్రదేశమున సత్యాగ్రహసమరము.

లాఠీదెబ్బలు మితిమీరినవి

ప్రభుత్వోద్యోగులకును లాఠీదెబ్బలే

రామచంద్రపురం

సెంట్రలు బ్యాంకి పనిమీద రామచంద్రపురమునకు వెడలిన కోఆపరేటివు బ్యాంకు ఇనిస్పెక్టరు శ్రీకోకా వెంకటపతిరావు, చీఫు ఇనిస్పెక్టర్ ఆంజనేయులు గారు నొక బంగళాయందు నిద్రపోవుచుండ కొంత సేపటికి కాంగ్రెసు వాలంటీర్లు యచ్చటకే వచ్చి పరుండిరి. ఈ సంగతి వెంకటపతిరావు గారకు తెలియదు. తెల్లవారుజామున పోలీసువారలు వచ్చి ప్రభుత్వోద్యోగులను, వాలంటీరులను లాఠీలతో మోదిరి. అయ్యా, మేము వాలంటీరులము కాము గవర్నమెంటు ఉద్యోగులమని యెంత చెప్పినను పోలీసువారు పాటించరైరి. పోలీసువారి లాఠీలు ప్రభుత్వోద్యోగులను కూడ విడువలేదు.

తెనాలి

౧౪౪ సెక్షను ప్రయోగింపబడెను

తెనాలిలో ౧౪౪ సెక్షను అమలులోనికి తేబడినది. ఈ ప్రకారము సభలు, ఊరేగింపులు జరుప వీలులేదు. ఐదుగురు ఒక్కచోట సమావేశము కాగూడదు.

ఈ ఆర్డరు ౨-డు నెలల వరకు అమలులో నుండును.

నేటి వరకు నిర్బంధింప బడిన భారత యోధుల సంఖ్య

పారసీలు	౫౬
స్త్రీలు	౧౭౧
మహమ్మదీయులు	౬౭౨
హిందువులు యితరులు	౬౮౯౫
	౭౩౯౭

స్త్రీపురుషభేద ముండునా!

బొంబాయి స్త్రీలకు దెబ్బలు తగులుటనుగూర్చి

పాకతాపోగారి యభిప్రాయము

[illegible] బొంబాయి పార్క్ మైదానములో పోలీసు [illegible] స్త్రీలకు [illegible] దెబ్బలు తగులుటను గూర్చి తమ యభిప్రాయమును [illegible] పాకతాపోగారి యిట్లు వెలిబుచ్చిరి.—ప్రస్తుతము స్త్రీలట్టి స్థలములకు వెళ్ళరాదని నా విశ్వాసము. ఇది సమరమే యైనచో స్త్రీలచటి యోధులని తెలిసినచో స్త్రీ అయినను పురుషుడైనను, పురుషుడయినను కొట్టబడును. హైందవధర్మము ప్రకారము స్త్రీలపై చెయ్యెత్తరాదనుట యిట్లు. స్త్రీల కనుచితమగు నుద్దేశ్యముల కొరకై కాదు. వారు వాదనములుగా నొకలయి తప్పు [illegible] అని. చాంద్బీబి లాటి హైందవ యోధురాలైన స్త్రీలు పోరాడగోరినచో వారు శరీర బాధలను ఓర్చుకొనవలెను.

[illegible] ఎప్పుడో యొకప్పుడు నా సహాయము [illegible] తమ మతము నెవలను, లేకయు నవలను తమపూర్వ విధులను నిర్వర్తించెద రనుటలో [illegible] సందియము నెట్టులనే. ఈ సంగమునందలి యోధులెవరైన నిప్పుడు పురుషులతో బాటు కష్టములను భరింపగలరు. స్త్రీలకును, పురుషులకును నడుమ నెట్టి భేదమును జూపుటకును వీలుండదు.

కావున మా నాయకులు ఈ సంగమునకు దీనికొనిచ్చియు. యీసమయములో ప్రత్యేక [illegible] యుపన్యాసము లనవసరమనియు, [illegible] నగుపరచవలయుననియు నా కొరకు వేచినచో నది సరికాదేమో.

స్థానిక వార్తలు

పద్మశాలీ యోద్యమము

ప్రభుత్వమువారితో పత్రవ్యవహారము

—

మంగీపన్ను విషయము ఆలోచనలో నున్నది

మహాఘనతవహించిన నైజాము ప్రభుత్వమువారి ప్రభుత్వపరా కార్యదర్శుల సముఖమునకు 3 వ అక్టోబరు ౧౯౨౯ తేదిగల విన్నపపత్రము అఖిలభారత మహాసభపక్షమున పంపబడియుండెను. అట్టి విన్నపపత్రము పరిశ్రామికశాఖా కార్యదర్శులగు బి. ఏ. కొలిన్సు సి.ఐ.ఇ ఐ. సి. ఎస్ గారి సన్నిధికి ప్రభుత్వసభవారంపిరి. అద్దాని విషయములో దిగువలేఖ సం. ౫౬౫ తేది ౩౦-౯-౩౯ మహాసభాధ్యక్షులగు పొ. మాదర కృష్ణమూర్తి బి. ఏ. బి. ఎల్. తాకీవాడగారి పేర పంపబడినది.

"తాముంపిన లేఖనుగురించి తమకీవిధమున ప్రత్యుత్తర మొసగుట కాజ్ఞాపింపబడినాను.

౧. ఆక్షేపింపబడు [మంగీ] కరోడిగిరిపన్నును తొలగించువిషయము ఆలోచనలో నున్నది. అతిత్వరిత ౹౹ గా హుకుము జారీచేయబడునన్న నమ్మకముగలదు.

౨. ఈ రాష్ట్రములో నేతపరిశ్రమాభివృద్ధికై ఏర్పడిన సంఘములు ఆదివరకేగలవు. ఇంక నట్టి వేర్పడుటకు ఎట్టి నిర్బంధమునులేదు. సంఘస్థాపన విషయమున దరఖాస్తులు వచ్చినతోడనే వీలున్నంతవరకేర్పాటు చేయబడును.

౩. పరిశ్రమలందు నవయువకులను తర్ఫియతు చేయుటకు ఇప్పుడు ఇండస్ట్రియల్ ట్రస్టుఫండు పేర సొకము గలదు. దీనినుండి విద్యార్థులకు వేతనముల నొసంగి ప్రోత్సహించు టవకాశముగలదు. రాష్ట్రేతర ప్రాంతములందు సంస్థలయందు తర్ఫియతుపొందు కోరికతో పెట్టుకొను దరఖాస్తులను సాదరపూర్వకముగా చూచెదము. రాష్ట్రములో గృహపరిశ్రమ విద్యాశాల నేర్పరుపబడినది. దీనిలో ముఖ్యముగా నేతపని చేయువారికి పని నేర్పబడుచున్నది. ఈ సంస్థ హైదరాబాదులోనే గలదు.

సాంఘిక ప్రచారము విమిత్తము నిరాటంకముగా సభలు జరుపుకొనుట పేగారి వెట్టి మాన్పుట సిచపద న్యాయ హారమును తొలగించుట మొహతర్పా [మగ్గముపన్ను] నిషేధించుట ఉన్నతోద్యోగములు పద్మశాలీయులకొసంగుట లోకలు బోర్డులు శాసన సభలు మున్నగువానిలో సాంఘికప్రతినిధుల నియమించుట మొదలగు విషయములను గురించి మాలుగుజారీ ఆబ్కారీశాఖా కార్యదర్శులకంపింపబడినవి వారాయా విషయములను గురించి తమకు నేరుగా తెలుపుదురు.

లక్ష్మణరాయ వర్ధంతి

గురువారము 26-6-30వాడు సాయంకాలము శ్రీకృష్ణ దేవరా యాంధ్రభాషా నిలయ మందిరమున లక్ష్మణరాయవర్ధంతి జయప్రదముగ జరుపబడెను. శ్రీయుతసురవరము ప్రతాపరెడ్డి గారధ్యక్షత వహించిరి.

శ్రీయుత వేదాంతాచారిగారు, కోర్టిశేషఘైన శ్రీకొమర్రాజు లక్ష్మణరావుగారిని గురించి చక్కని పద్యములను జదివిరి.

తరువాతి నాటి ముఖ్యోపన్యాసకులగు శ్రీయుతకోటి రామకృష్ణారావుగారు లక్ష్మణరావుగారి వాఙ్మయసేవ, శైలి స్వతంత్రరచన, నిష్పాక్షికత, మొదలగుసుగుణములను గురించి విపులముగ నుపన్యసించిరి.

అధ్యక్షుల యుపసంహారోపన్యాసముతో సభ ముగిసెను.

రెండవ ప్రజాపక్ష విద్యా మహాసభ

ఇదివరకు రెండుమారులు తారీఖులు ప్రకటింపబడియు ప్రభుత్వమువారేర్పరచిన నిర్బంధముల కారణమువలన మాసమాసముల క్రింద ఆగిపోయిన ఈ మహాసభను డాక్టరు రాజ ప్రసాదు త్రిపాఠీ (అలహాబాదు) గారి అధ్యక్షతతో జరుపుటకు ప్రభుత్వమువారు ఇప్పుడు తమ యంగీకారమును దయచేసియున్నారు సభ హైదరాబాదునందె జరుగును

వసభ ఏయే తేదిలలో సమావేశమగునది ముందు ప్రకటింపబడును

కాశీనాథరావు వైద్య ఎం ఏ ఎల్ ఎల్ బి
కార్యదర్శి
మాడపాటి హనుమంతరావు
సంయుక్త కార్యదర్శి

కాంగ్రెసు వైద్యాలయము

—

హైదరీగారి సానుభూతి

గతవారపు సంచికలో మేము ఆర్థికశాఖా మంత్రిగారు నవాబు హైదరీ బొంబాయి కాంగ్రెసు వైద్యాలయమును దర్శించిరని ప్రకటించి యుంటిమి హైదరీగారు వైద్యాలయమును గురించి ఇట్లు అభిప్రాయ మిచ్చియున్నారు:

కాంగ్రెసు ఆసుపత్రిలో చికిత్సపొందు చున్నవారి సంతోషమును చికిత్స చేయుచున్నవారు లోకుల విషయమై వారు చూపుచున్న జాగ్రత్తయును మానవసస్నులను ఎక్కువగా హార్షించునవి. ఇంతకన్న నెక్కువగ నేనేమియు చెప్పజాలను. వారం దరును శీఘ్రకాలములో పూర్తిగా స్వస్థత నొందవలయునని నేను కోరుచుంటిని. వారికి సహాయ పడిన వారిని భగవంతుడు ఆశీర్వదించు గాక!"

కీ. శే. ధర్మభిక్షుగారు

గత శుక్రవారమునాడు సాయంకాలము ౬ గంటలకు దేవిదాన్ బాగుయందు కీ. శే. ధర్మభిక్షుగారి యకాలమరణమును గురించి నొక స్మారకసభ జరిగెను. పండితకేశవరావుగారు సభాధ్యక్షత వహించిరి ముఖ్యనాయక తీర్మానానంతరము సభ ముగిసెను.

రౌండు టేబిల్ ప్రతినిధులు

ఈ రాష్ట్రమునుండి రౌండుటేబిల్ సమావేశమునకేగనున్న ప్రతినిధులు నిర్ణాకేగ నున్నారు,

మహాత్ముని విముదల

మహాత్మగాంధిగారి జైలు ప్రవేశము కర్మ కలగచు నని నాకు సూచనగా విశదమయినది అందువల్ల వారి ప్రవేశకాలములో శుభద్వాదశలో యుండుటవలనను, గురువు సప్తమస్థానమం దుండుటవలనను కని, మిధునరాశిని వీక్షించుట చేత మహాత్ముని విముదల కోజాలదు ఒక సమయమున అట్టి యవరోధముల నిర్బంధమునుండి ౧౦ మొదలు ౨౦ లోపల విముదల అవును

ఇట్లు
వి. చెన్నయ్యశాస్త్రి
౩౦-౬-౧౯౩౦ చిత్తూరుజిల్లా కొప్పం

భవసార క్షత్రియకుల దైవం వారిచే స్థాపింపబడిన శ్రీ విశ్వేశ్వర దేవాలయములో పద్మావతీ మాతకు సం॥ ఆషాఢ శు॥ ౧౧ ఆదివారము ది॥ ౬-౭-౧౯౩౦సం॥ రథోత్సవము మరికనా ఆషాఢ శు॥ ౧౨ సోమవారము ది॥ ౭-౭-౧౯౩౦ బ్రాహ్మణ సమారాధన రాత్రి భజన పూజ ఆషాఢ శు॥ ౧౩ మంగళవారం రాత్రికి పాలకీ ఆషాఢ శు॥ ౧౪ బుధవారం ది॥ ౯-౭-౧౯౩౦ సం॥ రాత్రికి భజన ఆషాఢ శు॥ ౧౫ గురువారం ది॥ ౧౦-౭-౧౯౩౦సం॥ భోజన సోమాలకొల్క కొగలదు.

భవసార క్షత్రియుల మండలి.
పటాకెట ఆండాజు
కార్యదర్శి.

—

గణపవరం

పికెటింగు చేసినందుకు శిక్ష

తాడేపల్లి గూడెం తాలూకా లోని గ్రామమగు గణపవరం వంమ పలువురు కాంగ్రెసు సైనికులు పికెటింగు చేయుట వలన నిర్బంధింప బడిరి.

గుంటూరు

గాంధీటోపిల్లై ధాడి

బొంబాయినుండి వెలువడు "ఇండియన్ డైలీమెయిల్" పత్రికలో "క్రానికల్ పేటుడు" అనువారిట్లు వ్రాయుచున్నారు:—

గుంటూరుజిల్లా మెజిస్ట్రేటు కాప్యతకే క్రని గడించెను. గాని అతనిపేరు సామ్రాజ్య ఉద్ధారకుల పట్టికలో స్వర్ణాక్షరములతో లిఖింపబడునని ఈదేశమునందు అధికారమునందుండినవారిలో నెవరైన నిదివరకు ఎప్పుడైన నుడివిన శ్రీకృష్ణ ప ద జా అ న ం ద ం త టిలోను యీ ఉద్యోగి అగ్ర స్థానమును పొందజాలమును సులభముగానే అగ్రస్థానమును వహింపగలడు. ఈ ఉద్యోగి మొదట తనకార్యత ... నే యీయము తలపు నాసగెనుకాని యితడు మొదట నొక సూచనను చేసినమాట విశ్వసించబడదు. ఇదియు ప్రతిమైనచో చారిత్రక విశ్వాసమగు సర్ మైకేల్ ఓడ్వయర్ గారి పరిపాలనములో సర్ జాగిసా మిగాడి పాలనము పాలనకు తలమాగ గలిగియుండెను.

నల్లగొండ

—

ఆమర్దాను

చెన్నవల వేశ్యకుమని పెనుతో ఎరగు సిద్దిక దీనాకుగారు మాయూరికివచ్చి హిందువులను వారినుతము తాల వాకుచు తమ మతమేనుంచిదని ప్రచారముగా వింటుచున్నారు. వీరు ఒక్క నల్లగొండ యందేకాక సూర్యాపేట మిరియాల గూడేమునను కూడవిడలి తమ యుపాధ్యాసముల నొసగిరి. వరుసయింప ప్రసాదుతాను ఆర్యసమాజికులు దూడవిచ్చుటకై వచ్చి వేదముల గురించిను పన్యాసముల నిచ్చిరి.

(ఒకవిలేఖరి)

—

పండిత మోతిలాలు నెహ్రూగారు

[గిరి]

జాతీయ మహాసభాధ్యక్షులగు పండిత జవహర్లాల్ నెహ్రూగారు నిర్బంధింపబడిన తరువాత వారి జనకులగు పండిత మోతిలాల్ నెహ్రూ గారు తాత్కాలిక జాతీయ మహాసభాధ్యక్షులుగా నెన్నుకొనబడిరి. వారును మొన్నటి దినము అరెస్టు చేయబడిరి.

మోతిలాల్ నెహ్రూగారు కశ్మీరు బ్రాహ్మణజాతికి చెందినవారు. వీరి పితాపితామహుల కాలమునుండి వీరు యు. పీ. యందే నివసించుచున్నారు. వీరిజనకులు ప్రథమోద్యోగిగా నుండిరి. చివర దినములలో వీరు ఢిల్లీ కొత్వాలుగా నుండిరి. పండిత మోతిలాల్ గారు పితృదేవులు మృతినొందిన నాలుగుమాసములకు ఢిల్లీనగరమున జన్మమొందిరి. వీరియన్నగారగు పండిత నందలాల్ నెహ్రూ గారిచే వీరి లాలన పాలనములు గావింపబడెను.

ఆకాలపు హిందూ ఆచారానుసారము ప్రథమమున వీరికి ఉర్దూ ఫారసీ భాషలు నేర్పబడినవి. వీరి ఆంగ్లభాష అను ౧౨ సంవత్సరముల యీడునను కల్పించిరి. ఇప్పటి వీరియన్నగారు వీరిని కాన్పూరునందలి ప్రభుత్వ పాఠశాలయందు ప్రవేశపెట్టిరి. ఆకాలమున వీరియన్నగారు పండిత నందలాలుగారు కాన్పూరునందు న్యాయవాదిగా నుండిరి. నందలాలుగారు ఎన్‌ట్రెన్సు పరీక్షయం దుత్తీర్ణులైనంతనే వీరియన్నగారు వీరిని అల్లాహాబాదునందలి మ్యూర్ కళాశాలయందు ప్రవేశపెట్టిరి. ఇచ్చట వీరు ఎఫ్. ఏ. పరీక్షయం దుత్తీర్ణులైరి కాని నాలుగు సంవత్సరముల కాలము వీరీ కళాశాలయందు గడిపినను బి. ఏ. పరీక్షయందు చేరలేదు. తరువాత హైకోర్టు వకీలు పరీక్షయందు చేరి అత్యుత్తములుగా నుత్తీర్ణులైరి ఆకారణమున వీరుమంచి బహుమతులు బొంది పెద్దవాగ్ధాటి ప్రపాఠులైరి.

వకీలుపరీక్షయం దుత్తీర్ణులైనతోడనే కాన్పూరునందు వీరి యన్నతో బాటు వకీలుగా పనిచేయ నారంభించిరి. ఆకాలమున వీరియన్నగారు పలువురు పేరుగాంచిన ప్రతిభగల న్యాయవాదులలో నొకరుగా నెన్నబడుచుండిరి వీరి అభ్యాసముకూడా ప్రోత్సాహకరముగా నుండెను కాని అభాగ్యవశమున మన మోతిలాల్ గారు చాలా బాల్యమందే తమ అన్న సహాయమును బాయజాలరైరి. కాని తమ స్వపాదములపై నిలువ శక్తిగలవాని జేసిన రెండవ సంవత్సరమునందే సంసారత్యాగము గావించి పరలోకమున కేగిరి అప్పుడొకవైపు ధనార్జనసాధన చింత బాధించుచుండ మరొకవైపు సంసారభారము ఆకాలమున తలపైబడెను వీరట్లు ౨౫ సంవత్సరములు కష్టజీవనము జరిపినతోడనే వీరివృత్తి ప్రకాశింపదొడంగి ద్రవ్యలాభము నణగద్రొక్క నారంభించెను. అనతికాలముననే వీరియన్నగారి కుండిన కీర్తియైశ్వర్యముల వీరు గడించిరి వీరు కాన్పూరునందు మూడు సంవత్సరములు మాత్రమే న్యాయవాదిగా పనిజేసిరి ౧౮౮౬ సంవత్సరమున వీరు సకుటుంబముగా అల్లాహాబాదునకేగిరి రెండు సంవత్సరముల కాలముననే ఇచ్చట వీరి ఆదాయము దానాపురెండు వేలవరకు హెచ్చెను. క్రమక్రమముగా వీరు అల్లాహాబాదు న్యాయవాదులలో నగ్రస్థానము వహించిరి వీరొకతడవు అల్లాహాబాదు హైకోర్టు న్యాయమూర్తిగాగూడ పనిజేసిరి

మోతిలాల్ గారి కొకకుమారుడును ఇరువురు కూతుర్లును గలరు. పరమదేశభక్తులగు శ్రీజవహర్లాల్ గారే వీరి పుత్రరత్నము. వీరు ఆంగ్లదేశమందలి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ పట్టభద్రులై బ్యారిష్టరీను గూడా బొందిరి. ౧౯౦౫ సంవత్సరమున భారతదేశ దృశ్యమును గాంచవేల్సు యువరాజుగారు భారతదేశమున కేతెంచి నప్పుడు బొంబాయి నగరమున కాలిడిన తోడనే "భారత వర్తకయువరాజెక్కడ?" [Where is merchant Prince of India?,,] యని విచారించినది ఈ జవాహర్లాల్ గారిని గూర్చియే. పాపమప్పుడీ వర్తకయువరాజుకారా గారమునకేలలు గాంచుచుండిన సంగతి ఆయనకేమి తెలియును? తెలియ నిచ్చినవారెవ్వరు!

పండితమోతిలాల్ గారు ౧౮౮౮వ సంవత్సరము నుండి అఖిలభారత కాంగ్రెస్సు కమేటీ సభ్యులుగా నున్నారు. వీరు యు. పి. ప్రాంతముల కాంగ్రెస్ కమేటీకిపది సంవత్సరముల అధ్యక్షులుగా నుండిరి ౧౯౦౭వ సంవత్సరమున అల్లాహాబాదునందు జరిగిన రాజకీయ మహాసభకు గూడా అధ్యక్షతవహించిరి. ప్రాంతీయసంఘ సంస్కరణ మహాసభ (ఆగ్రా,) యు. పి. రాజకీయ మహాసభ (లక్నో) అఖిల భారత పక్షీల వివాహబిల్ మహాసభ (దెహాలీ) ఇత్యాదులకుగూడా అధ్యక్షతవహించిరి. ౧౯౦౯వ సంవత్సరమున యు. పి. కౌన్సిలు సభ్యులుగా నెన్నుకోబడిరి. తరువాతనెప్పుడును ఈ కౌన్సిలునకు సభ్యుడుగా నెన్నుకోబడుచుండిరి అటుపిమ్మట వీరుసహాయనిరాకరణోద్యమమునకు పాల్గొన నారంభించిరి. ౧౯౧౨వ సంవత్సరమున అల్లాహాబాదు మ్యూనిసిపల్ బోర్డుకి సభ్యులుగాగూడా నెన్నుకోబడిరి. కాని ౧౯౧౫వ సంవత్సరమున వీరాసభ్యత్వమునకు రాజీనామానొసంగిరి. వీరు అల్లాహాబాదు మింటోపార్కు మెమోరియల్ కమెటీ కధ్యక్షులుగను, అచ్చటినివాస మితి ఉపాధ్యక్షులుగను, విద్యాసంబంధ రహిసాన్యులు అధ్యక్షులుగను, స్థానికఖ్యాయివా దిసంఘాధ్యక్షులుగను, హామిల్టన్ లీగుయొక్క అధ్యక్షులుగను గూడా భారతమాతకు తమసేవనర్పించిరి. వీరుసహాయనిరాకరణోద్యమమున జేరిన పిమ్మట అనేక మహాసభల కధ్యక్షతవహించిరి. సహాయనిరాకరణోద్యమ ప్రముఖ సమయమున వేల్సుయువరాజుగారు భారతమాత దర్శనార్థమే తెంచినప్పుడు వారిని బహిష్కరించిరను నేరముపై వీరు కారాగారమున కంపబడిరి. అప్పుడు వీరితో సహావీరను టుంబమునారం దరికినదే ప్రాప్తి ప్రాప్తించెను. వీరికు మారులగు జవాహర్లాల్ నెహ్రూ వీరియన్నకు మారులగు మోహన్‌లాల్ నెహ్రూ శ్యామలాల్ నెహ్రూగార్లు గూడా శ్రీకృష్ణ జన్మస్థానమున కొంతకాలమును వసింపవలసి వచ్చెను. జవాహర్లాల్ గారు దీనికి మ్మునుగూడా అనేక సారులు జేలుకేగివచ్చిరి.

పండిత మోతిలాల్ గారు పెక్కుమహాసభల కధ్యక్షులై యుండుటయే గాక వార్తాపత్రికా మూలమునగూడా రాష్ట్రీయభావముల ప్రచారము గావించిరి అల్లాహాబాదు లీడర్ పత్రిక డైరక్టరులలో నొకరుగా వీరు చాలా కాలము పనిచేసిరి ఇప్పటికీ లీడరునందు వీరి భాగము గలదు. ఇదిగాక స్వీయ ద్రవ్యముతో ఇండిపెండెంట్ అను దైనిక పత్రికను ౧౯౧౯వ సంవత్సరమున వెలువరించిరి, దేశీయులస్వాతంత్ర్యమునుండి మేలొక్కప్పగు అనేక ఉద్రేక పూరిత వ్యాసములందు ప్రకటింపబడుచు దైత్యస్వాతంత్ర్యమునబాయుచు ఈ పత్రికానామమును సార్థకపరుపబడుచుండెను. కాని ఇట్టి ఉత్తమ పత్రిక చాలా కాలము నిలువలేకపోయెను చాలారు సందర్భవశమున కొంతకాలము సేవనొనర్చినపిమ్మట బాగిపోయెను. దీని మూలమున సహాయ నిరాకరణోద్యమమున అమిత ప్రచారము గావింపబడెను

వీరింతకీర్తివంతులైనను దేశభక్తులైనను, యూ. పి. గవర్నరుగు మెస్టన్ గారి పరమమిత్రులైనను ఆంగ్లప్రభుత్వము వీరికెట్టి బిరుదము నొసగలేదు కాని అచ్చటి కార్యనిర్వాహకసభకును సబ్‌కమేటికిని సభ్యులుగా నెన్నుకొనిరి యూ. పి. లోని ప్రకోపశాక మేటీ సభ్యత్వమునందు వీరికి స్థానమువెను భారత రక్షణ సంబంధనేత సంగటన కార్యమునందుగూడా వీరు సహాయ మొనర్చిరి ఈ కమేటి భారత సేవిభాగమును పరిశీలించుటకేర్పడియుండెను కాని తరువాత వీరీ సభ్యత్వమునకుగూడా రాజీనామా నొసంగిరి

సహాయనిరాకరణోద్యమ నాయకులలో వీరగ్రస్థానము వహించిరి. వీరీ ఉద్యమమున ప్రవేశించుటవలన ఈ ఉద్యమమున కలిగిన లాభమమితము కాని దౌర్భాగ్యవశమున యీ ఉద్యమము సఫలముగాలేదు. పిమ్మటవీరు కీర్తిశేషులైన సి. ఆర్. దాసుగారితోజేరి స్వరాజ్య పార్టీని ఏర్పరచిరి కౌన్సిలు, అసెంబ్లీ మొదలగువానిలో కాంగ్రెసువారు జొరబడవలయునని దీని ముఖ్యసూత్రము. మోతీలాల్ గారు అసెంబ్లీ సభ్యులుగను (M.L.A.) స్వరాజ్య పార్టీనాయకులుగను నుండిరి ఈ ఉద్యమమున అమిత సహాయులైన దేశబంధుదాసుగారు స్వర్గీయులైనందున వీరికి గలిగిన మనఃతాపము, అవర్ణనీయము భారతదేశమునంతటి నల్లాడించి విదేశములయందుగూడా చర్చనీయమయిన నెహ్రూ రిపోర్టుయొక్క అధ్యక్షులుగానుండినవారు వీరే. రతెన జాతీయ మహాసభాధ్యక్షులై కల్కత్తాలోకట మునదిరోహించి రెండువేల బెల్లాకాళ్ళులనుబడు ముందునడువ రెండువందల పుణ్యసువాసినుల మంగళహారతులయిన గము వెంబడింప మహోత్సవమున గొంపోబడి చక్రవర్తుల పదవిని అలంకరింపజేసిన, భారతదేశ చర్త్రియందవపూర్వ స్థానమున హించినదీ మోతీలాల్ నెహ్రూగారే ఇట్టినుప్రత్యేకదానికి బాదరగను మరి బాగ్యమీ భారతమాత నోచుకొనదో!

సమకాలిక అభిప్రాయము

పండితమోతీలాల్ నెహ్రూగారిని బంధనము

అఖిల భారత కాంగ్రెసు సంఘమాన్యులగు పండిత మోతీలాల్ నెహ్రూగారును, కార్యదర్శులగు డాక్టర్ సయ్యద్ మహమూద్ గారును, నేటిదినము అలహాబాదులో అరెస్టు గావింపబడిరి కాంగ్రెసు కార్యనిర్వాహకసభ అక్రమ సంఘసభయని ప్రకటింపబడెను. కాంగ్రెసు సంఘమును తీవ్ర నణచివేచి, దేశనాయకులగు పండిత మోతీలాల్ నెహ్రూగారిని నిర్బంధించుట వలన, దేశపరిస్థితులు మరింత విషమమై స్వాతంత్ర్యోద్యమము అధిక వ్యాప్తి గాంచుట దప్పనేరు లాభము గలుగజాలదు. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులందరును నేడో రేపో నిర్బంధింపబడెదరని తలంప వచ్చును. "ఆంధ్ర"

గ్రామ సమాచారములు
District News

చెన్నూరు

గోదావరి వాచనాలయము.
షష్ఠమవార్షికోత్సవము

ప్రథమ దినచర్య.

ప్రమోదూతనామ సం॥ జ్యేష్ఠ బ॥ ౯, ౧౦ శుక్ర శని వారములందు నాలాపు ఒక వందప్రేక్షకులతో బ్ర॥ శ్రీ॥ శేషాద్రిశాస్త్రిగారి యధ్యక్షతక్రింద వార్షికోత్సవసభ ౫ ఘంటలకు సమావేశ మైనది. శ్రీరాంభట్ల వెంకటయ్యగారు దైవప్రార్థనము గావించిన పిమ్మట కార్యనిర్వాహక సంఘాధ్యక్షులగు మ. రా. శ్రీ రామకృష్ణారావు వకీలుగారు వాచనాలయ ప్రస్తుత పరిస్థితులను దెలుపుచు సభ్యులకు స్వాగతమును దెలిపిరి. తరువాత అధ్యక్షులగు శాస్త్రిగారు తమ ప్రారంభోపన్యాసమును గావింపుచు దేశాభ్యున్నతికి కారణములగు పరోపకారము, ఐకమత్యము, విద్యాసంస్థలు మున్నగు విషయములను గురించి విపులముగా నుపన్యసించిరి. తదనంతరము కార్యదర్శి వాచనాలయముయొక్క ఆదాయవ్యయములను, అభివృద్ధి మొదలగు విషయములను వివేదికద్వారా వినిపించినపిమ్మట మ. రా. శ్రీ మాంధాలరావుగారు "ఐకమత్యము" "పూర్వాచారము" లనుగురించియు బ్ర॥ శ్రీ. రాంభట్ల చంద్రయ్యగారు 'సత్యము'ను గురించియు శ్రీ ఎం. వి. మాధవరావుగారు "ఉపన్యాసవిధానము" ను గురించియు మ. రా. శ్రీ రామకృష్ణారావు వకీలుగారు తెలుగు భాషనుగురించి దాని ప్రాముఖ్యతను దెలుపుచు నుపన్యసించిరి. తరువాత ౭॥ గంటలకు తాంబూలాది సత్కారములతో సభ ముగింపబడెను.

ద్వితీయ దినచర్య

సాయంకాలము ౫ ఘం॥ ని ౧౫ ని॥లకు సభసమావేశమైనది ప్రథమమున బ్ర. శ్రీ. శ్రీరాంభట్ల వెంకటయ్యగారు సర్వమంగళ మనుగీర్తన గానముగా నుపన్యసించి నల్లగొండ సుందరరాంగారు విద్యార్థి పరిషత్ ఏర్పాటు చేయుటయు రామచంద్రరావుగారు విద్యార్థి కర్తవ్యము" ను గూర్చియు వ్రాసికొని తెచ్చిన యుపన్యాసముల జదివి వినిపించిరి. తరువాత రాబోవు సప్తమ సంవత్సరమునకై యెన్నికలుగావింప బడినవి.

కార్యనిర్వాహక వర్గము

౧. మ. రా. శ్రీ. విశ్వనాథ రావుకాచేగారు వకీలు అధ్యక్షులు.

౨. మ. రా. శ్రీ. మాదేపల్లి వెంకటరామరావుగారు ఉపాధ్యక్షులు.

ఉద్యోగులు

౧ కార్యదర్శి:— శ్రీ. వేగల రాజన్నగారు.

౨ సహాయకార్యదర్శి:— శ్రీ నల్లగొండ సుందరరాం గారు.

కోశాధిపతి:— మ. రా. శ్రీ చిట్టా రాధాకృష్ణయ్యగారు.

తదనంతరము శ్రీ నిజాం ప్రభువుగారికినీ వారి సంతతికిని సకలవిధముల శుభములు గలుగుటకు భగవంతుని ప్రార్థించుచు కృతజ్ఞతాది వందనములతో సభ ౭ గంటలకు ముగింపబడెను.

ఇట్లు
వే. రాజన్న
కార్యదర్శి

యజ్ఞపాలెము
[స్వకీయ విలేఖరి]

కాలమాన స్థితి

మృగశిరా ప్రవేశము కాగానే వర్షములు కురిసి వ్యవసాయదారుల కానంద కరముగా జేసినవి. ప్రవాస పైరులు వేయుచున్నారు.

౧౧—౯—౩౯ తారీఖున జిల్లా మొహతెమీం సా॥ గారు మా గ్రామముగనుచేసి కొంతమంది పన్నులను మదత్తు కట్టనిచ్చినవియు, పత్రికలు చదువ వచ్చుననియు, గ్రామమును మాసపలసినదని పిటిషను పెట్టినవారికి ఆజ్ఞాపించి వెళ్లిరి.

౧౮—౯—౩౯ న, కిలిగ్నీక్ పోలీసువారు జిల్లానుంచి వచ్చి యిచటనున్న దారివెంట కాపలా కాయుచున్నారు. యికపై ప్రకారము వరంగల్ వరకు కాపలా యుండునట్లు తెలియుచున్నది. ఇదేగాక సాయంత్రము యీ గ్రామ సమీపమున నున్న రేమిడిపల్లి అను గ్రామమందు ఒక పంతులుని భార్య, భర్తపై రంకు నేరము మోపి భర్త యొక్క పట్టెకోయలు కోసినది. సర్కిల్ అమీనా సాహెబు గారు కేసు విచారించుచున్నారు. ప్రస్తుతము దవాఖానయందు చికిత్స పొందుచున్నాడు.

స్త్రీలపాఠశాల

శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసమ్మ గారియొక్క జాయిదాములో మాణిక్యమ్మగారు వచ్చియుండిరి. నేటికి దాదాపు ఒక సంవత్సరము పనిచేసిరి. వీరు వచ్చిన తర్వాత హీనస్థితిలోనికి వచ్చెను. ఈమెగారికి భర్త లేకపోయినను గర్భిణీదాల్చి నవమాసములు మోసి స్వగ్రామము [ఖమ్మంమెట్టు] చేరిరి, ఇక ముందునించి మా పాఠశాలయందు సరియయిన మార్గముల బోధించు, యుపాధ్యాయుని పంపవలెనని ప్రభుత్వము వారిని ప్రార్థించుచున్నాము

౧౬—౯—౩౯ తేది శనివారపు పత్రికయందు శ్రీ చంద్రమౌళీశ్వర గ్రంథాలయ మందు బహిరంగ సభ జరుగుట నూతనపు ప్రస్తుతాధ్యక్షుని ఎన్నుకొనుట అని ప్రకటించినది. ఇది నిరాధారపు వార్త.

విసునూరు
[విలేఖరి]
[నల్లగొండ జిల్లా]

మృగశిరకార్తె ప్రవేశించిననాటినుండి వర్షములేదు. పశువులకు రోగాలు మేత లేక పోవుటవలన రైతులకు కష్టముగానున్నది. ఇప్పటిలో ఆయినఆర్ద్ర ప్రవేశము కల్గి వర్షము లుపడుచేనా యని ఆశ,

ఈ గ్రామం రైతు సంఘం ఆరంభ మాదిత్వము గనుండి యిప్పుడు కొద్దిగా సంచలనము జరుగుచుండుట చూచుచున్నది ఇందియొక ఆశ్చర్యకరమైనది సంఘములోని వారలు తమ తమ పనుల నెరవేర్చుకొని యితరుల పరోపకారము సంఘమువారి శ్రేయోభిలాష లేక స్వార్థపరత్వమే నుండుట వాస్తవము. తమ తమ ప్రవర్తనల పరతంత్ర [illegible] ముందు ఆయన [illegible] భయముచేత నయ్యి సంఘము మేలుకొరకు విచారించుచున్నారు. సంఘములో చేరియున్న పేదలు పట్వారీలు అన్ని [illegible] నుల పేదల పట్వారీల యుద్దేశమే అనుసరించు [illegible] గోరుచున్నది కావున సంఘములోనున్న రైతు [illegible] గారము పోకనాని ఆయన చేసి తమ బాగోగులు విచారించు కొన

నిలయమును యింటిలో ముఖ్యం చదువు వచ్చినవారియందే భారముండగలదు.

సంఘ సమాచారములు కార్యదర్శియొక్క అసంద ర్భా కష్టముచే వీలు ఉత్సాహములేక వ్రాయుచుండిరి.

బాసర

[ఒక విలేఖరి]

కాలస్థితి

మృగశిరారంభమునుండి ఒక్కవాన కురిసినది. నిత్త నములు రెండు రోజులనుండి వేయుచున్నారు. త్రాగుటకు నీళ్లు లభించుట కష్టముగానున్నది. గోధుములు ౫ శేర్లు వి య్యము ౮॥ శేర్లు జొన్నలు ౧౨ శేర్లుగా అమ్మబడు చున్నవి.

కలరా

౧౨ రోజులనుండి కలరా వ్యాపించినది ఇదివరకు ౨౦ గురు మనుజులు మృతినొందిరి డాక్టరు పంపబడినారు.

శారదా అక్టు

పై అక్టును నిజాంలో సాగనివ్వకుంటకై వైదికధర్మ బోధిని సికిందరాబాదువారు జేయుసభావ్వాన పత్రికల య ందు గ్రహింపజాలని మహారాష్ట్ర ప్రాంత ఆంధ్రవైశ్యుల ముందుగా కొద్ది పైసలవారు పాటుపడుదురు గాక

చీరాల

౧౮౮ సెక్షను నుల్లంఘించి వందమంది చీరాలలో పలువురిని అరస్టుచేసి పదేసినెలల కఠినశిక్షల విధించిరి. ఇంకను ప్రజలు ఈ సెక్షను నుల్లంఘించుచునేయున్నారు.

తెనాలిలో శిక్షలు

శ్రీయుత కొత్తమాసు నరసింహారావుగారు అరెస్టు చేయబడి యున్నారు. కఠినశిక్ష విధింపబడిరి.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

1	బి. ఎస్. సెట్టి అండు కోరెసిడెన్సీబజారు	
2	నా. గౌరీశంకరవర్మ	,,
3	కాళిదాసు బి పురోహిత్	,,
4	డి. యస్. మెహతా షక్కరు మసీదు ఎదుట	గౌలిగూడ

వైష్ణవులకు ముఖ్యపారాయణగ్రంథము

కృష్ణా నందలవారి సంస్కృత శ్లోకముతో శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానంద సరస్వతీస్వాములుంగారు రచించియున్నారు

ఇది ప్రాచీన గ్రంథము

ఈ శ్లోకములను మేము అచ్చువేయించి యున్నారము సీనికి తెలుగు పద్యముల తెనుగుమాతృకూడ చేయించి యున్నాము. ఉపనిషత్ పండిత ఆలూరు [illegible] భాషా విద్వాంసులు [illegible] శాస్త్రులవారు ఈ పద్యములను రచించినారు. శ్లోకములును పద్యములును నొక [illegible]

కొలది ప్రతులు మాత్రమే

వెల ౦-౨-౦

విలయమువారు [illegible] టపాటికెట్లు (స్టాంపులు) పంపిన వారికి గ్రంథమును ఇక్కడ పోస్టుద్వారా పంపుదుము

గోలకొండ పత్రికాకార్యాలయము

ప్రామువుబజారు దక్షిణ హైదరాబాదు

భారతదేశ భావిపరిణామము

నెహ్రూ సంఘమువారి సూచనలు

భారతదేశములో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు తగిన రాజ్యాంగ విధానమును తయారు చేయుటకై అఖిలపక్ష మహాసభవారు పండిత మోతీలాలుగారిచే కూడిన నొక సంఘమును నియమించియుండిరి. ఆ సంఘమువారు మన రాజ్యాంగవిధాన మెట్లుండవలెనో యని సూచించుచు నొక రిపోర్టును తయారుచేసిరి దానిపేరే నెహ్రూనివేదిక.

బ్రిటిషు ప్రభుత్వమువారు భారతదేశము ఎట్టి హక్కుల పొందదగునో తెలిసికొనుటకై సర్ జాన్ సైమన్ అనువారితో కూడిన నొక కమిషను [సంఘము] నేర్పాటుజేసి మనదేశమునకంపిరి, వీరు హిందూదేశమునకు వచ్చి ముఖ్యపట్ట ణముల దర్శించి నాయకులనబడువారితో కలసి సాక్ష్యముల గైకొని ఇంగ్లాండునకు మరలిపోయిరి. [జాతీయవాదులు ఈ కమిషనును బహిష్కరించిన విషయము పత్రికా పాఠకులకు విదితమే]

ఈ సైమన్ కమిషన్‌వారు చేసిన విచారణల గ్రంథమునే సైమన్ నివేదిక యని యందురు ఇందు సూచింపబడిన విషయములు „గోలకొండపత్రిక,, గత సంచికయందును అంతకు ముందు సంచికలందును వివరించబడినవి.

నెహ్రూసంఘమువారు చేసిన సూచనలలో కొన్ని పాఠకుల యెదుట నుంచిన భారతదేశ మునకు ఏ సూచన లర్హ ములో నేవి అనర్హములో తెలియగలవు.

నెహ్రూనివేదిక సూచనలు

౧ ఆంగ్లసామ్రాజ్యమునందుగల వివిధజాతుల సము దాయమునందు అధినివేశరాజ్యములగు కెనడా డొమినియన్ దక్షిణ ఆఫ్రికా (యూనియన్) ఆస్ట్రేలియా (కామన్వెల్తు) న్యూజిలాండు (డొమినియన్) ఐరిషుఫ్రీస్టేటులతో బాటు భారతదేశమునకు సమాన ప్రతిపత్తి యుండవలెను భారత దేశముయొక్క శాంతి సౌఖ్యములకును క్రమపద్ధతికిని సుప రిపాలనమునకును అవసరములగు శాసనముల జేయువధికారము కలిగిన పార్లమెంటు సభయును పార్లమెంటునకు బాధ్యులైన కార్యనిర్వాహకవర్గమును నుండవలెను, మరియు ఈ దేశము భారత ప్రజాస్వామ్యము Common wealth of India) అని వ్యవహరింపబడవలెను

౨ ఈ శాసనమును ఈ శాసనము ననుసరించి ప్రజా స్వామ్య ప్రభుత్వమువారిచే జేయబడు ఇతర శాసనములను న్యాయస్థానములు వివిధరాష్ట్రప్రజలు ప్రజాస్వామ్యమునం దలి ప్రతియొకము విధిగా పరిగణించవలెను బ్రిటిషు ఇం డియాకు వర్తించునట్టు భారతశాసనసభవారుచేసిన శాసన ములయందును రాష్ట్రీయ శాసనసభ శాసనముల యందును ఎట్లు విధింప బడియున్నప్పటికిని అవి యీ శాసనములకు బాధించవు ప్రజాస్వామ్య శాసనములు హిందూదేశ సము ద్రభాగము లయందును వర్తించును

పౌరశబ్ద నిర్వచనము

౩ భారత ప్రజాస్వామ్యముయొక్క సరిహద్దులలో పు ట్టినవాడుగాని ప్రజాస్వామ్యముయొక్క సరిహద్దులలో పుట్టి నట్టి లేదా అన్యదేశీయుడై ప్రజాస్వామ్య పౌరహక్కుల సం పాదించినట్టివాని కుమారుడుగాని ఏ యితర దేశమునందును పౌరసత్వపు హక్కులులేనివాడైనయెడల పౌరుడుగా పరిగ ణింపబడును.

సార్వజనిక హక్కులు

౪ ప్రజాశాంతికి భంగముగాను నీతికి విరుద్ధముగాను విధముగ ఎవరి యభిప్రాయమువారు నిర్భయముగా ప్రకటిం చుటకును యుద్ధపరికరములేనియెడ లేకుండ శాంతియుతముగా నొక్కచో జేరుటకును వృత్తిసంఘముల నేర్పరచుటకును ప్రతివానికి హక్కుగలదు

౫ ప్రజాశాంతికి భంగములేని నీతివిరుద్ధము కానట్టివిధ మున ఎవరి ఆత్మసాక్షిగా వారు ప్రవర్తించుటకును ఎవరి కిష్టమువచ్చిన మతమును వారవలంబించుటకును ప్రతివానికి హక్కుగలదు

౬ భారత ప్రజాస్వామ్యమునకు అభిమానమత మొ క్కటియుండరాదు ప్రజాస్వామ్యములో నేరాష్ట్రమునకు గూడ యిట్టి యభిమానమత ముండరాదు. ప్రభుత్వమువారు ప్రత్యేకముగాగాని, పరోక్షముగాగాని యేమతము ననుసరిం చెడివారికి గూడ ద్రవ్యసహాయము చేయరాదు. ఒకమతము నందు నమ్మకము గలవారిని ఆదరించుట గాని, యింకొక మతమునందు నమ్మకము గలవారిని నిరాకరించుట గాని ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు పనికిరాదు.

౭. కార్మికుల స్థితిగతులను అభివృద్ధి చేయుటకును దేశము యొక్క ఆర్థిక సంపత్తిని వృద్ధిచేయుటకును సంఘములను సమితులను స్థాపించుటకు ప్రతివ్యక్తికి గల హక్కులు గ్యారంటీ చేయబడినవి ఈ స్వేచ్ఛను తగ్గించునట్టి యు అటంక పెట్టునట్టియు ఒప్పందములు పనులు న్యాయవిరుద్ధములు

౮ ప్రతిపౌరునకు ఆయుధముల నుంచుకొనుటకును ధరిం చుటకును [ఇందు విషయమయి చేయబడు నిబంధనల ననుస రించి] హక్కుగలదు

౯ స్త్రీలకును పురుషులకును పౌరసత్వపుహక్కులు సమా నములు

పార్లమెంటు

౧౦ ప్రజాస్వామ్యముయొక్క శాసనాధికారము భారత పార్లమెంటువారి యందును, రాజు సెనేటుసభ ప్రజాప్రతినిధి సభ కల భారత పార్లమెంటు అని పిలువబడును

౧౧ విదేశ వ్యవహారములందును అధికారసామ్రాజ్యములకుగల యధికారములన్నియు భారతపార్లమెంటు కధికారము గలిగి యుండును

స్వదేశ సంస్థానములు

౧౨ స్వదేశసంస్థానములవిషయమై యిదివరకు చేసికొన బడిన ఒడంబడికలు మున్నగువాని ననుసరించి భారత ప్రభు త్వమువారే హక్కులను బాధ్యతలను వహించియున్నారో ఆటిహక్కులను బాధ్యతలను ప్రజాస్వామ్య ప్రభుత్వమువారు గూడ కలిగియుందురు

సాంఘిక ప్రాతినిధ్యము

ప్రజాప్రతినిధిసభకును. రాష్ట్రీయశాసన సభల కన్నిటి కిని సంయుక్త మిశ్రమ నియోజక వర్గములే యుండవలెను

భాషాప్రయుక్త రాష్ట్రములు

రాష్ట్రములు కడుశీఘ్రముగా నభివృద్ధి జెందవలెనని మనము కోరు రాష్ట్రభాష మూలకముగా నా రాష్ట్ర వ్యవహారముల నన్నిటిని జరుపుట తప్పదు. కావున భాషాప్ర యుక్త రాష్ట్రములుగా దేశమును విభజించుటయే అత్యంత వాంఛనీయము.

కావలెను.

నిజాం రాష్ట్రములోని ఆంధ్ర జిల్లాలలో పర్యటనము సల్పుచువిద్యా వైజ్ఞానిక విషయములం దుపన్యసించుటకు సమర్థుడైన ప్రచారకుడు కావలసియున్నాడు. ఉర్దూ తెనుగు రెండును బాగుగ వచ్చియుండవలెను. అభ్యర్థులు "కేంద్ర సంఘ కార్యదర్శి, ఆంధ్రకుటీరము, రెసిడెన్సిబజారు, హైదరాబాదు" అను చిరునామాకు దరఖాస్తులు పంపుకొనవలెను.

గోలకొండ పత్రిక
తూర్పు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭—౦—౦
అర్ధ ,, ,,	౩—౧౨—౦
విడి పత్రిక	౦—౧—౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K Balakrishna Reddy